# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు

## (1919 - 2010)



రాజ్యాంగ వ్యవస్థలు

కీలక పరిణామాలు

ఉద్యమాలు

ఆచార్య మారంరాజు సత్యనారాయణరావు

ప్రజాశక్తి బుక్‌హౌస్

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు

## (1919 - 2010)

## రాజ్యాంగ వ్యవస్థలు - కీలక పరిణామాలు - ఉద్యమాలు

ఆచార్య మారంరాజు సత్యనారాయణరావు

పూర్వ రాజనీతి శాస్త్ర శాఖాధిపతి

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

ప్రతులకు

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర

హైదరాబాద్-20. ఫోన్ : 040 - 27660013

ప్రచురణ సంఖ్య : 1177

ప్రజాశక్తి ప్రథమ ముద్రణ : డిసెంబర్, 2010

వెల : రు. 125/-

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్

1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-20. ఫోన్ : 040 - 27608107

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| | ముందుమాట | ............... | 5 |
| | ప్రస్తావన | ............... | 6 |
| | రెండవ ముద్రణ | ............... | 10 |
| 1. | రాష్ట్ర రాజకీయాల అధ్యయన దృక్పథాలు | ............... | 11 |
| 2. | భారత సమాఖ్య : రాష్ట్రాలు | ............... | 27 |
| 3. | ఆంధ్రప్రదేశ్ అవతరణ | ............... | 39 |
| 4. | గవర్నరు | ............... | 61 |
| 5. | ముఖ్యమంత్రి | ............... | 77 |
| 6. | మంత్రివర్గం | ............... | 95 |
| 7. | శాసనసభ | ............... | 107 |
| 8. | న్యాయవ్యవస్థ | ............... | 131 |
| 9. | సచివాలయం | ............... | 141 |
| 10. | ఉద్యమాలు | ............... | 149 |
| 11. | రాజకీయ పార్టీలు | ............... | 195 |
| 12. | ఎన్నికలు | ............... | 277 |
| 13. | కొనసాగింపు | ............... | 293 |
| 14. | అనుబంధం-1 | ............... | 299 |
| 15. | అనుబంధం-2 | ............... | 300 |
| ఆరు సూత్రాల పథకం | | ............... | 303 |
| చట్టసభల్లో బలాబలాలు, ప్రభుత్వాల రూపురేఖలు | | ............... | 304 |
| తెలుగులో ఉపయుక్త గ్రంథాలు | | ............... | 316 |

# ముందుమాట

**ఆం**ధ్రప్రదేశ్ రాజకీయాలకు సంబంధించిన పుస్తకాలు తక్కువగానే అందుబాటులో వున్న నేపథ్యంలో ఎం.సత్యనారాయణరావు గారు రచించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు అన్న పుస్తకాన్ని పునర్ముద్రిస్తున్నాం. 1992లో మొదటిసారి వెలువడిన ఈ పుస్తకంలో మామూలుగా ప్రస్తావనకు రాని కొన్ని ప్రత్యేకాంశాలు వున్న విషయం పాఠకులు గమనించగలుగుతారు. ఇప్పుడు చాలా ఎక్కువగా చర్చకు వస్తున్న కొన్ని సమస్యల పూర్వాపరాలు, మూలకారణాలు మలుపులూ కూడా తెలుస్తాయి. ఇది విద్యార్థుల కోసం, పరీక్షార్థుల సాధారణ సమాచారం కోసం రూపొందించబడింది గనుక ఆ కోణంలోనే తీసుకోవాల్సి వుంటుంది. ఆ మేరకు ఇందులోని అభిప్రాయాలు రచయిత స్వంత అభిప్రాయాలే తప్ప మొత్తంగా ప్రచురణకర్తలవిగా భావించనవసరం లేదు. ఈ పుస్తకం వెలువడిన తర్వాత వచ్చిన పరిణామాలను రేఖామాత్రంగా చివరి అధ్యాయంలో పొందుపరిచే ప్రయత్నం జరిగింది. పట్టికలు కూడా అందుకు ఉపయోగపడతాయి. భవిష్యత్తులో ఇందుకు సంబంధించి మరింత సమగ్రమైన అధ్యాయం జత చేయగలం. అయితే కళ్లముందు నడుస్తున్న చరిత్ర కంటే గతంలోని రాజకీయ పరిణామాలను అందునా విస్తృత అంశాలను సాకల్యంగా ఇందులో పరిశీలించడం పాఠకులు చూడొచ్చు. ఇప్పుడు పాలక పక్షంలో చూస్తున్న అంతర్గత కలహాలు కొత్త గాదని, అలాగే ప్రాంతీయ పరమైన అంశాల వెనక కూడా పాలక వర్గ విన్యాసాలు వ్యూహ ప్రతివ్యూహాలు వున్నాయని ఈ పుస్తకంలోని సమాచారం సాధికారికంగా వెల్లడిస్తుంది. అందుకే రాజకీయ విద్యార్థులెవరికైనా ఇది అవశ్య పఠనీయం. రచయిత సత్యనారాయణగారికి అభినందనలు తెల్పుతూ ఇది పాఠకాదరణకు పాత్రమవుతుందని విశ్వసిస్తున్నాం.

**- ప్రజాశక్తి బుక్‌హౌస్**

# ప్రస్తావన

మన దేశం సమాఖ్య రాజ్యం. అంటే రెండు రకాల ప్రభుత్వాలు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ప్రభుత్వ నిర్మాణంలో, పాలనా విధానంలో రెండు రకాల ప్రభుత్వాలకు మార్గదర్శి భారత రాజ్యాంగమే. రాష్ట్రాలకు ప్రత్యేక రాజ్యాంగాలు లేవు. రాజ్యాంగ చట్రంలోనే రాష్ట్రాలన్నీ పని చేస్తాయి. జనాభాలోనూ, వైశాల్యంలోనూ, ఆర్థిక, సాంఘిక, అభివృద్ధి స్థాయిలలోనూ రాష్ట్రాల మధ్య వైవిధ్యం ఉంది.

రాజ్యాంగం ఏర్పరచిన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ వృద్ధికి, మనుగడకూ రాష్టాలు సహాయకారులు. సాంఘిక, ఆర్థిక, సాంస్కృతికాభివృద్ధిలో కూడా భాగస్వాములే. జాతీయస్థాయి రాజకీయాలకు, రాష్ట్ర రాజకీయాలు దోహదకారులు. కేంద్ర ప్రభుత్వంలోనూ, రాష్ట్ర ప్రభుత్వంలో ఒకే విధమైన నిర్మితులున్నప్పటికీ, ఆచరణలో మాత్రం వాటి మధ్య పూర్తి సారూప్యం లేదు. రాష్ట్రాలన్నింటిలో రాజకీయ స్వరూప స్వభావాలు ఒకే విధంగా లేవు. రాష్ట్ర రాజకీయాలు, జాతీయ రాజకీయాలు పరస్పర పోషకాలైనా, జాతీయ రాజకీయాలను రాష్ట్ర రాజకీయాలు అమితంగా ప్రభావితం చేస్తున్నాయి. రాష్ట్ర రాజకీయాలకు ఇంత ప్రాముఖ్యం ఉన్నా, మన విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో, రాష్ట్ర రాజకీయాల మీద శాస్త్రీయ దృష్టి ప్రసరించటం లేదు. రాష్ట్ర రాజకీయాల బోధన, పరిశీలన, పరిశోధన అతి తక్కువస్థాయిలో ఉన్నాయి. మన దేశంలోని రాష్ట్ర రాజకీయాల శాస్త్రీయ అధ్యయనానికి పరిశోధనకు నాంది పలికింది విదేశీ సామాజిక శాస్త్రజ్ఞులే. స్వదేశీ రాజకీయ శాస్త్రజ్ఞులు రాష్ట్ర రాజకీయాలపై అధ్యయనం చేయడం ఇటీవలె ప్రారంభమైంది.

మన రాష్ట్రంలో రాజకీయాల అధ్యయనం ఆలస్యంగా ప్రారంభమైంది. రాష్ట్ర రాజకీయాల అధ్యయనాన్ని ఇటీవలి కాలంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎక్కువగా ప్రోత్సహిస్తోంది. చాలా మంది అధ్యాపకులు, పరిశోధకులు రాష్ట్ర రాజకీయాలను భిన్న దృక్కోణాల నుండి నిశితంగా పరిశోధన చేస్తూ, సిద్ధాంత వ్యాసాలు సమర్పిస్తున్నారు. ప్రత్యేకంగా ఎన్నికల రాజకీయాలపై, ఓటర్ల ప్రవర్తనలపై విభిన్న అధ్యయనాలు జరుగుతున్నాయి. అంతేగాక ఉస్మానియా విశ్వవిద్యాలయం బి.ఎ., ఎం.ఎ., చదివే విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు పఠనీయ అంశంగా కూడా నిర్ణయించింది.

దీంతో రాష్ట్ర రాజకీయాల అధ్యయనానికి కొత్త గుర్తింపు కలిగింది. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల రాజకీయ శాస్త్ర విభాగాలు కూడా ఉస్మానియా విశ్వవిద్యాలయం దారిలోనే నడుస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల అధ్యయనానికి ఆద్యులు ఆచార్య మామిడిపూడి వెంకట రంగయ్యగారు. ఆ తరువాత ఆచార్య జి. రాంరెడ్డిగారు విశేష కృషి చేశారు. ఈ అధ్యయనాన్ని వారు స్వయంగా చేపట్టడమేగాక, చాలా మంది పరిశోధకులను ఉత్తేజపరిచి ప్రోత్సహించారు. తత్ఫలితంగా రాష్ట్ర రాజకీయాలపై రచనలు వెలువడ్డాయి. రాష్ట్ర రాజకీయాల అధ్యయనంలో నా ప్రయత్నానికి ప్రధానమైన స్ఫూర్తిని ఆచార్య రాంరెడ్డిగారి నుంచే పొందాను.

రాష్ట్ర రాజకీయాల అధ్యయనం గుర్తింపు పొందిందేకాని అధ్యయనానికి అవసరమైన సమాచార సేకరణకు తగినంత కృషి జరగటంలేదు. రాష్ట్ర రాజకీయరంగంలోని ప్రధాన పాత్రధారులలో చాలా మంది తమ అనుభవాలను, జ్ఞాపకాలను ఇంత వరకు గ్రంథస్థం చేయలేదు. ఇక ముందు చేస్తారన్న ఆశ కూడా లేదు. 1969 సంవత్సరం ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమం ప్రారంభం దాకా జాతీయ ఆంగ్ల దినపత్రికలేవీ రాష్ట్ర రాజకీయాలకు తగినంత ప్రాధాన్యతనిచ్చి ప్రచురించిన జాడ కనపడదు. అప్పటి నుండే జాతీయ ఆంగ్ల దినపత్రికలు రాష్ట్ర రాజకీయాలవార్తలకు ప్రత్యేక ప్రాముఖ్యత, ప్రాధాన్యతను ఇస్తున్నాయి. తెలుగు దినపత్రికలు మాత్రం రాష్ట్ర రాజకీయాలకు ప్రాధాన్యతను ఇస్తున్నాయి. అందువల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల తీరుతెన్నుల సమగ్ర పరిశోధనకు తెలుగు పత్రికలే ప్రధాన మూలాధారాలు. రాష్ట్రంలోని ప్రభుత్వ గ్రంథాలయాలుగానీ, సంస్థలుకానీ తెలుగు దినపత్రికల పాత సంపుటాలను భద్రపరిచే ప్రయత్నాలు చేయటంలేదు. రాష్ట్ర రాజకీయాల అధ్యయనానికి అవసరమైన సమాచారం, ప్రభుత్వ కార్యాలయాల నుండి పొందడానికి అవకాశాల కన్నా అవరోధాలు మిన్న. రాజకీయాల్లో ఉన్న వారెవ్వరూ, రాగద్వేషాలకతీతంగా రాష్ట్ర రాజకీయాల స్వరూప స్వభావాలను విశ్లేషించటానికి కృషి చేయటం లేదు. విశ్వవిద్యాలయాల్లో రాష్ట్ర రాజకీయాలపై జరుగుతున్న పరిశీలనలన్నీ ఇంగ్లీషు భాషలోనే వస్తున్నాయి. తెలుగులో రావటం లేదు. డిగ్రీ స్థాయి బోధనకు తెలుగు మాధ్యమాన్ని ప్రభుత్వం గుర్తించింది. స్నాతకోత్తర స్థాయిలో సామాజిక శాస్త్రాల్లో విద్యార్థులు తెలుగులో పరీక్షా పత్రాలు రాయటానికి విశ్వవిద్యాలయాలు అనుమతించాయి. తెలుగు అకాడమీ చేపట్టిన పాఠ్యపుస్తక ప్రచురణ విద్యార్థులకు ఎంతోకొంత ఉపయోగంగానే ఉంది. రచనల కొరత చాలా ఉంది. ఈ కొరతను కొద్దిగానైనా తీర్చాలనీ, ఆంధ్రప్రదేశ్

రాష్ట్ర రాజకీయ స్వరూప స్వభావాల అవగాహనకు అవసరమైన సమాచారాన్ని తెలుగు విద్యార్థులకు అందించాలనే నా కృషిలో ఒక భాగమే ఈ గ్రంథం.

రాష్ట్ర రాజకీయాలను ఏయే ధృక్కోణాల నుంచి పరిశీలించ వచ్చునన్న ప్రస్తావనతో గ్రంథం ప్రారంభమవుతుంది. రాష్ట్ర రాజకీయాల అధ్యయనం విషయంలో ఇంత వరకు జరిగిన కృషి, జరగవలసిన ప్రయత్నాలను అధ్యయనం చేయాలనుకునే వారు ఏ విధంగా వాటిని పరిశీలించే వీలున్నదో కూడా సూచీమాత్రంగా చర్చించడమైంది. భారతదేశంలో రాష్ట్రాలు ఏ విధంగా రూపొందాయన్న విషయాన్ని రెండో అధ్యాయంలో ప్రస్తావించడమైంది. స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలోగల స్వదేశీ సంస్థానాలు ఏ విధంగా భారత యూనియన్‌లో చేరి ఏ స్వరూపాన్ని సంతరించుకున్నవన్న విషయం కూడా విశ్లేషించడమైంది. భాషా రాష్ట్రాల సమస్య దేశంలో ఏ విధంగా ప్రారంభమై రాష్ట్రాల పునర్విభజనకు దారి తీసిందన్న విషయం కూడా ప్రస్తావించడమైంది. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ అవతరణకు దారి తీసిన విషయాలను మూడో అధ్యాయంలో విపులంగా చర్చించటం జరిగింది. నాల్గవ అధ్యాయంలో రాష్ట్ర రాజకీయాలలో కీలకమైన రాజ్యాంగ సంస్థయైన గవర్నర్ పదవిని పరిశీలించడమైంది. దేశ రాజకీయ వ్యవస్థలో గవర్నరు పదవి రూపొందిన వైనం, అది ఏ విధంగా పరిణమించిందో ప్రస్తావిస్తూ, ఇటీవలి కాలంలో గవర్నరు పదవి విషయంలో జరిగిన వివిధ చర్చలను కూడా వివరణాత్మకంగా విశ్లేషించటం జరిగింది. ముఖ్యమంత్రులు ఎలా అధికారంలోకి వస్తారు. ఏ విధంగా మంత్రివర్గాలను ఏర్పరుస్తారు. ముఖ్యమంత్రి వ్యక్తుల సంక్షిప్త వ్యవహారసరళి మొదలైన విషయాలను ఐదవ అధ్యాయంలో చర్చించడమైంది. ఆ తరువాత ఆరు, ఏడు, ఎనిమిది అధ్యాయాలలో వరుసగా మంత్రివర్గం, శాసన మండలి, న్యాయవ్యవస్థ, సచివాలయాలకు సంబంధించిన విషయాలను విశదీకరించే ప్రయత్నం చేయడమైంది. పదవ అధ్యాయంలో రాష్ట్రంలో జరిగిన వివిధ ఉద్యమాలను వాటి ప్రభావాలను చర్చించడమైంది. ఈ అధ్యాయంలో సంఘటనల వివరాలకన్నా, విశ్లేషణాత్మక వివరణకే ప్రాధాన్యమివ్వటమైంది. చివరి రెండు అధ్యాయాల్లో రాష్ట్రంలో రూపం సంతరించుకొన్న వివిధ రాజకీయ పార్టీలు, వాటి ప్రయత్నాలు, ఎన్నికల ఫలితాలను విశదీకరించ ప్రయత్నించడం జరిగింది. గ్రంథ ప్రచురణ ప్రారంభమయ్యాక రాష్ట్రంలో జరిగిన ముఖ్యమంత్రుల మార్పిడికి సంబంధించిన అంశాలను చివరగా చర్చించడమైంది. తెలుగులో ఇప్పటి వరకు రాష్ట్ర రాజకీయాలపై ప్రచురితమైన గ్రంథాల పట్టికను చేర్చాం. గ్రంథ విస్తరణ భీతివల్ల ఆంగ్ల గ్రంథాల పట్టికను చేర్చలేదు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలపై ఇప్పటి వరకు వెలువడిన సిద్ధాంత వ్యాసాలు, రచనలు, పుస్తకాలు పరిమితమే అయినా, అవి ఈ గ్రంథరచనకు సహాయపడ్డాయి. ఈ నా కృషికి ప్రోత్సాహమిచ్చిన మిత్రులు పోలు సత్యనారాయణగారికి నా కృతజ్ఞతలు. ఈ గ్రంథరచన ప్రారంభం నుండి తుది దాకా అడుగడుగునా నాతో చర్చలలో పాల్గొని, విషయాలను విశ్లేషించి సహకారమందించిన మిత్రులు డా॥ ఎం.రాంచందర్‌గారికి నా మనఃపూర్వక కృతజ్ఞతాంజలి. సుప్రసిద్ధ రచయిత, మాన్యులు మిత్రులు రావూరి భరద్వాజగారు నా రాతప్రతిని సాకల్యంగా చదివి, వస్తుపరంగానూ, భాషాపరంగానూ అమూల్యమైన సలహాలిచ్చారు. వారికి కృతజ్ఞతా సుమాంజలి. నా పరిశోధనా కృషిని సదా ప్రోత్సహిస్తున్న డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా ఇటీవలనే పదవీ విరమణ చేసిన ఆచార్య ఆర్.వి.ఆర్. చంద్రశేఖర్‌రావు గారికి కృతజ్ఞతాభివందనాలు.

కళాశాల అధ్యాపకునిగా ఉన్న నన్ను, వెన్నుతట్టి ప్రోత్సహించి తెలుగులో రచనకు, ప్రచురణకు ప్రోత్సహించింది మిత్రులు మండవ శ్రీరామమూర్తిగారు. వారి వృత్తి సహకారోద్యమరంగం, ప్రవృత్తి సాహిత్యాభిలాష. వారి ప్రోత్సాహ ప్రోద్బలాలే నన్ను రచయితగా నిలబెడుతున్నాయి. వారికి ఈ గ్రంథాన్ని అంకితం చేయడంలో నాకెంతో సంతోషం, సంతృప్తి.

**- డా॥ ఎం. సత్యనారాయణరావు**

# రెండవ ముద్రణ

వర్తమాన రాష్ట్రరాజకీయాల మీద అధ్యయనాలు చాలా తక్కువగా ఉండి, కేవలం విశ్వవిద్యాలయాలకే పరిమితమయ్యాయి. బహుశా రాష్ట్రరాజకీయాలు అధ్యయనానికి తులతూగేవి కావన్న అభిప్రాయం చాలా మంది మనస్సుల్లో ఉంది. రాజకీయాల్లో క్రియాశీలంగా పాల్గొంటున్న నేతలెవ్వరూ సమగ్రంగా, సమతుల్యంగా నిష్పక్షపాతంగా తమ స్వీయ చరిత్రలు రాయటం లేదు.

నేను 1993లో ప్రచురించిన "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు" పాత్రికేయులను, విద్యార్థులను, విమర్శకులను బాగా ఆకట్టుకొంది. ఇప్పుడు అది రెండవ ముద్రణగా మీముందుకు వచ్చింది. అలా రావటానికి కారణం "ప్రజాశక్తి" బుక్‌హౌస్ సంపాదకులు తెలకపల్లి రవి. పదవీ విరమణానంతరం అధ్యయనాసక్తిని కొనసాగిస్తున్నప్పటికీ, ఓపిక, సమయ సందర్భాలు కలసి రాక, మనం ఏమిచేయలేమన్న నిరాసక్తి మొదలైనపుడు, తెలకపల్లి రవి పిలిచి, వెన్నుతట్టి, నే రచించిన గ్రంథ ప్రాధాన్యతను వక్కాణించి ద్వితీయ ముద్రణ ఆవశ్యకతను వివరించారు. ఆదిలో ప్రతిపాదనను కల అనుకున్నాను. కాని కల నిజమైంది. వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. గ్రంథ విస్తరణ భీతితో 1993-2009 వరకు జరిగిన రాష్ట్ర రాజకీయ సరళిని సూచీ మాత్రంగానే వివరించ ప్రయత్నించాను. మున్ముందు రాష్ట్ర రాజకీయాల తీరుతెన్నులు అధ్యయనం చేసే వారికి ఇది తోడ్పడుతుందని నా భావన.

రెండవ ముద్రణ బాధ్యతను తీసుకొన్న "ప్రజాశక్తి" ప్రచురణాలయం వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. నా లోని అధ్యయనాసక్తి పెరగటానికి దోహదపడిన నా పూర్వ విద్యార్థులు, స్నేహితులు, హితులు అందరికీ వందనాలు.

**- మారంరాజు సత్యనారాయణరావు**

# 1

# రాష్ట్ర రాజకీయాల అధ్యయన దృక్పథాలు

సువిశాల భారతదేశంలోని రాష్ట్రాలు యూరోపు ఖండంలోని చాలా స్వతంత్ర రాజ్యాల కన్నా జనాభాలోను, వైశాల్యంలోను పెద్దవి. భిన్నత్వాలకు నిలయమైన మన దేశాన్ని సమాఖ్య రాజ్యంగా రూపొందించుకొన్నాం. సమాఖ్యగా రూపొందించినప్పటికీ, వైవిధ్యాలు గల రాష్ట్రాలు దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థల వృద్ధికి చాలా దోహదం చేశాయి. స్వాతంత్ర్య సంగ్రామంలోను, దేశాభివృద్ధి కార్యక్రమాలలోను రాష్ట్రాలు అత్యంత ప్రాముఖ్యమైన పాత్రను నిర్వహించాయి. భారత రాజ్యాంగం కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఒకే విధమైన వ్యవస్థలను రూపొందించటమేగాక, సమాఖ్యలోని రాష్ట్రాలన్నింటికీ, ఒకే విధమైన వ్యవస్థను నిర్దేశించింది. భారతదేశంలోని రాష్ట్రాల గత చరిత్రగాని, సమకాలీన రాజకీయ ధోరణులుగాని ఒకే విధంగా లేవు. స్వాభావికమైన భిన్నత్వాలకు తోడుగా రాష్ట్రాల రాజకీయ సరళి కూడా ఒకే విధంగా లేదు.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి నాలుగున్నర దశాబ్దాలు గడిచినా రాష్ట్రాల రాజకీయాల ధోరణుల సమగ్ర అధ్యయనాలేవీ ఇంత వరకు సమగ్రంగా జరగలేదు. జాతీయ స్థాయిలో రాజ్యాంగం, రాజకీయాలను భిన్న దృక్కోణాల నుంచి పరిశీలించి అధ్యయనాలు చేయడమైంది. ఇప్పటి వరకు భారతదేశంలోని రాష్ట్రాల రాజకీయాలు అధ్యయనాంశాలుగా గుర్తింపు పొందలేదు. ఒక విధంగా రాష్ట్రాల రాజకీయాల అధ్యయనం విస్మరించబడిందనే చెప్పాలి. భారత రాజకీయాలలో రాష్ట్రాలకున్న స్థానం, ప్రాముఖ్యత, రాజకీయాల సరళి గురించి సరైన శాస్త్రీయమైన అధ్యయనం జరగలేదు. రాష్ట్రాల రాజకీయ స్వరూప స్వభావాలపై జరగవలసినంత పరిశోధనా కృషి కూడా జరగలేదు. భారతదేశ రాజకీయ వ్యవస్థ సంపూర్ణ అవగాహనకు వివిధ రాష్ట్రాలలోని రాజకీయ పరిణామాల అధ్యయనాలు దోహదకారిగా ఉంటాయి. దేశ ఆర్థికాభివృద్ధికి జరుగుతున్న కృషిలోని అస్థిరత్వాలు, మొదటగా రాష్ట్రాలలోనే ప్రారంభమవుతాయి. ఆ పిదప అవి జాతీయ స్థాయికి చేరుకుంటాయి. ఆర్థికాభివృద్ధి యోజనలు రాష్ట్రాల రాజకీయాలు ఆర్థికాభివృద్ధినీ ప్రభావితం చేస్తాయి. సమాఖ్య రాజ్య భావన, భాషా ప్రయుక్త రాష్ట్రాల సిద్ధాంతం దృష్ట్యానైనా రాష్ట్ర రాజకీయ వ్యవస్థల తీరుతెన్నులపై

ఎంతగానో పరిశోధనలు జరుగవలసి ఉంది. ఎన్నో రచనలు వెలువడవలసి ఉంది. రాష్ట్రాల రాజకీయాల అధ్యయనం, విదేశీ మేధావులను ఆకర్షించినంతగా దేశంలోని మేధావులను, సామాజిక పరిశోధకులను ప్రేరేపించలేకపోయింది. రాష్ట్రాల రాజకీయాల పరిణామాలపై, సంస్థల స్వరూప స్వభావాలపై సమగ్రమైన అధ్యయనాలకు ఇంత వరకు ప్రయత్నాలు జరుగలేదు. బహుశా జాతీయ రాజకీయాల అధ్యయనాలకు ఉన్న ప్రాధాన్యత రాష్ట్రాల రాజకీయాలకు లేదన్న అపోహ మేధావులలో ఏర్పడి ఉండవచ్చు.

## 2

రాష్ట్రాల రాజకీయ పరిణామాల మదింపుపై భారత రాజకీయ వ్యవస్థ అవగాహన ఆధారపడి ఉంటుంది. ఇది అతిశయోక్తి కాదు. భారత సమాఖ్యలో 25 రాష్ట్రాలున్నాయి. వీటిని భారత జాతీయ రాజకీయ వ్యవస్థకు పునాదిరాళ్ళుగా పేర్కొనవచ్చు. సమాఖ్య, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భారత ప్రజలకు ఒకే పౌరసత్వాన్ని కలుగజేశాయి. అమెరికాలో వలె మనకు సమాఖ్య రాష్ట్ర పౌరసత్వ ద్వైభాగీయత లేదు. సమాఖ్యలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాల కన్నా విస్తృతమైన విధులు, అధికారాలు ఉన్నాయి. అలాగని రాష్ట్రాల స్థాయి తక్కువది కాదు. దేశపౌరుల అవసరాలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వాలే ప్రాథమికంగా ప్రతిస్పందిస్తాయి. సాధారణ పౌరునికి కేంద్ర ప్రభుత్వం సుదూరంగా ఉంటుంది. కానీ అందుబాటులో ఉండదు. సాధారణంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ప్రజలకు ప్రత్యక్షంగా అనుభవంకావు. పౌరుల వ్యక్తిగత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ రాష్ట్రప్రభుత్వాల బాధ్యత. ప్రజోపయోగకరమైన వైద్య, విద్య, సహకార సంస్థల వంటి వాటిని రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహిస్తుంటాయి. రాష్ట్రాలు న్యాయస్థానాలను ఏర్పాటు చేసి న్యాయపాలనా నిర్వహణకు బాధ్యత వహిస్తాయి. వ్యవసాయాభివృద్ధి, విద్యా సంస్థల నిర్వహణ, పర్యవేక్షణ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పర్యవేక్షణ మొదలైన విషయాలలో రాష్ట్ర ప్రభుత్వాలకే అధికారాలున్నాయి. జాతీయ ప్రణాళికా కార్యక్రమాల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాల సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది. చాలా వరకు ప్రజోపయోగ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహిస్తుంటాయి. అందువల్ల ప్రజల శ్రేయో సంక్షేమాలు రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణ మీదనే ఆధారపడి ఉంటాయి.

జాతీయ నాయకులలో చాలా మంది, రాష్ట్రాలలో వివిధ పదవులను నిర్వహించాకనే జాతీయ స్థాయికి చేరుకుంటున్నారు. జాతీయ స్థాయి నాయకులకు రాష్ట్ర రాజకీయాలు శిక్షణాలయాలుగా ఉపయోగపడుతున్నాయి. స్వాతంత్ర్యానికి పూర్వం కొల్‌కతా, ముంబయి, చెన్నయ్, అలహాబాద్, పూణే నగరాల నుండి నాయకులు జాతీయ స్థాయికి చేరుకున్నారు. నేటి జాతీయ నాయకులు రాష్ట్రాలలో తమ వ్యక్తిత్వాలు వెల్లడయ్యాకనే జాతీయ స్థాయికి చేరుకోగలుగుతున్నారు. మొరార్జీ దేశాయ్, గోవింద వల్లభపంత్, చరణ్‌సింగ్, సంజీవరెడ్డి, వై.బి. చావాన్, జైల్‌సింగ్, పి.వి నరసింహారావు, వి.పి.సింగ్ మొదలైన నాయకులందరూ జాతీయ స్థాయికి చేరుకోవడానికి పూర్వం వారి స్వంత రాష్ట్రాలలో ముఖ్యమంత్రి పదవులను నిర్వహించిన వారే.

ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రాలే నిర్వహిస్తున్నాయి. అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం, తన సలహాలను నాయకత్వాన్ని రాష్ట్రాలకు లభింపచేస్తున్నది. అభివృద్ధికి సంబంధించిన వివిధ విషయాలపై ప్రాథమిక అధికారాలన్నీ రాష్ట్రాలకే చెంది ఉన్నవి. అంతేగాక కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమైన పాత్రను నిర్వహిస్తున్నాయి. చాలా సందర్భాలలో కేంద్ర ప్రభుత్వ విధుల నిర్వహణలో రాష్ట్రాలు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణలో ప్రజల భాగాస్వామ్యం రాష్ట్రాల స్థాయిలోనే అర్థవంతంగా ఉంటున్నది. యథార్థానికి సామాజిక ఆర్థిక రంగాలలో దేశాభివృద్ధికి మూలం రాష్ట్రాలేనని నిస్సందేహంగా చెప్పవచ్చు.

## 3

భారత రాజ్యాంగం సమాఖ్యలోని రాష్ట్రాలన్నింటికీ ఒకే విధమైన రాజ్యాంగ వ్యవస్థలను నిర్దేశించినప్పటికీ, ఆయా రాష్ట్రాల వ్యవస్థల వ్యవహరణలలో ప్రభావాలు, పరిస్థితులు చోటు చేసుకున్నాయి. అందువల్ల రాష్ట్రాలన్నింటికీ ఒకే విధమైన రాజకీయ వ్యవస్థలు ఉన్నప్పటికీ ప్రతి రాష్ట్రమూ, తనదైన ప్రత్యేక రాజకీయ ప్రవర్తనా సరళిని సంతరించుకొన్నది. జనాభా, విస్తీర్ణం, వనరులు, ఆర్థికాభివృద్ధి స్థాయిలలో రాష్ట్రాల మధ్య అనేకమైన భిన్నత్వాలున్నాయి. ఈ భిన్నత్వాలు కూడా రాష్ట్రాల రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. అందువల్ల వివిధ రాష్ట్రాల రాజకీయాలను సరైన ధృక్కోణంలో పరిశీలించాల్సి ఉన్నది.

ఒక రకంగా భారత రాజకీయ వ్యవస్థలో ఒక వైపు కేంద్ర ప్రభుత్వం, మరొక వైపు స్థానిక స్వపరిపాలనా సంస్థలకు మధ్య రాష్ట్రాలు మధ్యవర్తులుగా తమ తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. పై స్థాయిలో కేంద్ర ప్రభుత్వంతోను, క్రింది స్థాయిలో స్థానిక స్వపరిపాలనా సంస్థలతోను రాష్ట్రాలు సన్నిహితమైన సంబంధాలను కలిగి ఉంటున్నాయి. ప్రత్యక్షంగా ప్రజలను ప్రభావపరిచే అనేక విషయాలలో రాష్ట్ర ప్రభుత్వాలకు దగ్గరి సంబంధాలున్నాయి. దేశ రాజకీయాలకు జిల్లాలే రంగ స్థలాలు. చాలా మంది, ప్రభుత్వ చర్యలు రాష్ట్రం నుంచే ప్రారంభమవుతాయని భావిస్తుంటారు. ప్రజల ఆశయాలకు, ఆశాభావాలకు రాష్ట్రాలే ఎక్కువగా ప్రతిస్పందిస్తుంటాయి. ప్రజల విమర్శలు గూడా రాష్ట్ర ప్రభుత్వాల మీదకే సంధించి ఉంటాయి.

రాష్ట్ర రాజకీయ వ్యవస్థను జాతీయ, స్థానిక రాజకీయాల సంగమ స్థానంగా భావించాలి. అవి పరస్పరాధారభూతమైన స్వరూప స్వభావాలను కలిగి ఉన్నాయి. సాంప్రదాయక సమాజం నుండి ఆధునిక సామాజిక వ్యవస్థగా రూపొందడానికి భారతీయ సమాజం కృషి చేస్తున్నది. భారత జాతీయ జీవనాన్ని రాష్ట్ర జీవనాన్ని ఒక సూక్ష్మ రూపంగా భావింపవచ్చు.

## 4

భారత సమాఖ్యలో కేంద్రీకృత స్వభావమే అధికంగా ఉన్నప్పటికీ, రాజకీయ అధ్యయనాల్లో రాష్ట్ర రాజకీయాలకు ఎందుకు ప్రాధాన్యత లభించలేదన్నది ప్రధాన విషయం.

దేశంలోని కేంద్రీకృత రాజ్యాంగ నిర్మితులు రాష్ట్ర రాజకీయాలపై తమ ప్రభావ ముద్రను వేయటంవల్ల రాష్ట్రాల సమస్యలు, రాజకీయాలు, మేధావుల దృష్టిని ఆకర్షించలేకపోతున్నాయి. భూసంస్కరణల అమలుపరచటం రాష్ట్రాలదే బాధ్యత అయినప్పటికీ, ఈ పరంగా కేంద్ర ప్రభుత్వ విధానం ఏమిటన్న విషయం మీదనే అందరూ దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. జాతీయ ప్రయోజనాలు, జాతీయ పార్టీలు, జాతీయ ప్రచారాలు రాష్ట్ర రాజకీయాలపై ప్రగాఢ ప్రభావాన్ని కలుగజేస్తున్నాయి. జాతీయ రాజకీయాలకు అధిక ప్రాధాన్యతనివ్వడానికి అలవాటు పడటంవల్ల రాష్ట్ర రాజకీయాలకు సముచితమైన స్థానం కూడా లభించటం లేదు. సుదీర్ఘకాలం కేంద్రంలోను రాష్ట్రాలలోను కాంగ్రెస్‌పార్టీయే అధికారంలో ఉంది. అందువల్ల కూడా రాష్ట్రాల రాజకీయాలు ప్రాధాన్యతను సంతరించుకోలేక పోయాయి. మేధావుల దృష్టి అంతర్జాతీయ రాజకీయాల మీదే ఎక్కువగా లగ్నమై ఉండటంవల్ల రాష్ట్రాల రాజకీయాల అధ్యయనం మరుగున పడిపోయింది. కాని మేధావివర్గాలలో ఇటీవలి కాలంలో చాలా మార్పులు వచ్చాయి జాతీయ అంతర్జాతీయ రాజకీయాలతోపాటుగా రాష్ట్రాల రాజకీయాల అధ్యయన ప్రాధాన్యతకు గుర్తింపు లభించింది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత వలస పాలకుల నుండి విమోచనం పొందిన సాంప్రదాయక సమాజాలు ఆధునికీకరణకు చేస్తున్న కృషిని అంచనా వేసేందుకు రాష్ట్రాల రాజకీయాల అధ్యయనం కూడా అవసరమని భావింపబడుతున్నది. అందువల్లనే రాజనీతి శాస్త్రజ్ఞులు, మానవ పరిణామ శాస్త్రజ్ఞులు సాంప్రదాయక సమాజాల ఆధునికీకరణకు ప్రయత్నాలను అధ్యయనం చేయడము ప్రారంభించారు.

## 5

మన దేశంలో రాష్ట్ర రాజకీయాల అధ్యయనం చాలా కొద్ది మంది పరిశోధకులను మాత్రమే ఆకర్షించింది. బహుశా రాష్ట్ర రాజకీయాల అధ్యయనం మరీ సంకుచితమైనదన్న ఆలోచన వారిని వెంటాడి ఉండవచ్చు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వం తెలంగాణా ప్రాంతంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటం చాలా మంది మేధావులను ఈ తరహా అధ్యయనానికి పురికొల్పింది. తర్వాతి కాలంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమం, నక్సలైట్ ఉద్యమం దేశ విదేశ మేధావుల దృష్టిని ఆకర్షించింది. ఉప ప్రాంతీయ ఉద్యమాలను కూడా అధ్యయనం చేశారు. కాని ఇవేవీ రాష్ట్ర రాజకీయాల సమగ్ర అధ్యయనానికి దారితీయలేదు. రాష్ట్ర రాజకీయాలలో కులం, మతం, భాష, తెగలు, ముఠాలు అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. సాంప్రదాయక అనుభూతులు, విధేయతలు, ప్రవర్తనలు రాష్ట్ర స్థాయిలో ఆధునికీకరణ ప్రయత్నాలకు అడ్డునిలుస్తున్నాయి. భారత జాతీయ సమైక్యతకు సంబంధించినంత వరకు రాష్ట్ర రాజకీయాల ప్రవర్తనలు యావద్భారత దృష్టిని ఆకర్షించాయి. భాషాప్రయుక్తంగా రాష్ట్రాల పునర్విభజన జరగాలనీ, దక్షిణాది రాష్ట్రాలలో జరిగిన ప్రజా ఉద్యమాలు, ఆందోళనలు జాతీయ దృష్టిని ఆకర్షించి సముచిత చర్యలకు ప్రోత్సాహాన్ని కలుగుజేశాయి. వీటి ఫలితమే 1956లో ప్రారంభమైన రాష్ట్రాల పునర్విభజన. అధికార భాష విషయంలో తమిళనాడు రాష్ట్రంలో జరిగిన ఆందోళన యావద్భారత దృష్టిని ఆకర్షించటమే కాకుండా చివరకు విధాన సవరణకు కూడా దారి తీసింది. ఈ వ్యవహారాలలో దేశంలోని

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/book/AndhraPradesh+Rashtra+Raja
keeyalu+1919+2010

* * *